


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను


విశాఖపట్నం, ఆదివారం 28-11-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 61 పేజీలు : 08 వెల : 1 రూపాయి


### విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

## పార్లమెంటులో పోరాడుతాం

- బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే సిఎం జగన్ లక్ష్యం
- మహిళలను కించపరిచిన చంద్రబాబు మహిళల ఆత్మగౌరవం పేరుతో ఉద్యమిస్తాననడం విడ్డూరం.
- ప్రచారం కోసం వెంపర్లాడే స్వభావం బాబుది, ప్రజలకోసం ఆరాటపడే గుణం జగన్ ది
- కరోనా కొత్తవేరియంట్ను గుర్తించినట్లు డబ్ల్యుహెచ్ ఓ వెల్లడించడం ఆందోళనకరం
- మహిళా శాస్త్రవేత్తలను ప్రోత్సహించేదిశగా ఇండోజర్మన్ విసెర్ ప్రోగ్రాం
- ప్రపంచపు మెట్టమెదటి మల్టీ మోడల్ బ్రెయిన్ ఇమేజింగ్ డేటా ను అభివృద్ధి చేసిన ఎన్ బి ఆర్ సి, ఇండియా

- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలో రాజీపడే ప్రశక్తేలేదని, పార్లమెంట్ సభ్యులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన దిశానిర్దేశానికి అనుగుణంగా పార్లమెంటు లో గళమెత్తుతామని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్రాంట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనకు వ్యతిరేకంగా పోరాడడంతోపాటు అత్యంత ప్రాధాన్యత అంశాలైన ప్రత్యేక హెూదా, పోలవలంలపై కేంద్రాన్ని నిలదీస్తామని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఈ మేరకు అత్యదిక పదవులు వారికే ఇచ్చారని విజయసాయి రెడ్డి అన్నారు. బిసి వర్గానికి చెందిన తమ్మినేని సీతారాంను స్పీకర్ చేసారని, దళిత వర్గానికి చెందిన మోషేన్ రాజును మండలి చైర్మెన్, మైనారిటీ వర్గానికి చెందిన మహిళ జకియా ఖానమ్ ను డిప్యూటీ చైర్ పర్సన్ ను చేసారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అత్యున్నత పదువులపై కూర్చోబెట్టిన ఘణత సిఎం జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు.

తహశీల్దార్ వనజాక్షిపై సొంత పార్టీ రౌడీ ఎమ్మెల్యే దాడి చేస్తే ఆమెదే తప్పని తిట్టిన ప్రబుద్ధుడు,వైజాగ్ బీచ్ లో బికినీ పదర్శన పెట్టాలన్నోడు, కోడలు మగబిడ్డను కంటానంటే అత్త వద్దంటుందా అని పురుష దురహంకారం ప్రదర్శించినోడు మహిళల ఆత్మగౌరవం గూర్చి ఉద్యమిస్తాననడం విడ్డూరంగా ఉందని అన్నారు.

ప్రచారం కోసం వెంపర్లాడే స్వభావం బాబు దని, ప్రజలకోసం ఆరాటపడే గుణం జగన్ దని అన్నారు. తుఫాన్ వచ్చినా, వరదలు వచ్చినా రయ్యిన వెల్లి అధికారులపై రంకెలు వేస్తూ ప్రచారానికి పోజులివ్వడం బాబుకి అలవాటని అన్నారు. ముమ్మరం


తరువాయి 2లో..




































# హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సహాయం



అనకాపల్లి (విజయభాను న్యూస్) : తగరపువలసలో గల అనిల్ నీరుకొండ డెంటల్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ వి.కుమార్, డాక్టర్. పల్లవి దంపతులకు చెందిన వియ్ హెల్ప్ పూర్ స్వచందసంస్థ వ్యవస్థాపకులు ఢోల.శివకుమార్ సహకారంతో అనకాపల్లిలో గల దివ్య వెల్ఫేర్ సొసైటీకి చెందిన సుమారు 50 మంది హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు శనివారం బియ్యం, నూనె, గోధుమపిండి, రాగిపిండి, బెల్లం, బఠాణీ, సబ్బులను నిత్యావసర సరుకులుగా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్. వి.కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను సమాజం చిన్న చూపు చూడకుండా వారిని ప్రేమతో ఆధరించినట్లయితే వారు మానసికంగా, దృఢంగా మారి వారి జీవితకాలాన్ని సంతోషంగా జీవించగలరాని పిలుపునిచ్చారు.అంతేకాకుండా రాబోయే 3 నెలలకు కూడా వీరికి నిత్యావసర వస్తువులను వియ్ హెల్ప్ పూర్ వారి సహకారంతో అందిస్తామని హామీ ఇచ్చారు.

ఇందులో అనకాపల్లి ఆస్పత్రి హెచ్ఐవి ఎయిడ్స్ కౌన్సిలర్ మరియు దివ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు వేగేసిన.ప్రసాద్, రాజు పాల్గొన్నారు.

## గోతులను పూడ్చు విధానాన్ని...
# యు.జి.డి. పని విధానాన్ని పరిశీలించిన
### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ శనివారం 3, 4వ జోన్లలో రోడ్డు మధ్యలో ఇటీవల వర్షాల కారణంగా ఏర్పడిన గోతులను పూడ్చే విధానాన్ని పరిశీలించారు. ద్వారకానగర్ 2వ లైన్ లోని ఇనిస్టెంట్ మిక్సీతో పూడ్చుచున్న గోతులను పరిశీలించి, చేసే విధానాన్ని, గోతులు పూడ్చడానికి అయ్యే వ్యయాన్ని అడిగి తెలుసుకున్నారు. పూడ్చిన గోతులు ఎంత సమయంలో సెట్ అవుతుందని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కెజీహెచ్ బీచ్ రోడ్లో కూడా పోతోలి ఫిల్లింగ్ మిక్స్ తో ఏ విధంగా పనిచేస్తున్నారో పరిశీలించి రెండింటికి ఫిల్లింగ్ యొక్క వ్యత్యాసానికి అగు ఖర్చును ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయం వద్ద భూ గర్భ డ్రైనేజి యొక్క రోబో పనితీరును, దాని నిర్వహణను పరిశీలించి, కార్మికుల పనికి, రోబో పనికి మధ్య తేడాను ఇంజినీరింగు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ శివ ప్రసాద్ రాజు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రావాడలో ఒటియస్ పత్రాలు అందజేత



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం రావాడ గ్రామపంచాయతీ సచివాలయంలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం(ఓ.టి.ఎస్) నిమిత్తము 10వేల రూపాయలు చెల్లించిన 30 మందికి గృహహక్కు పొందిన లబ్ధిదారులకు హక్కు పత్రాలను,రుణ చెల్లింపు పత్రాలను అందచేశారు. అనంతరం ఓ.టి.ఎస్ పథకం అమలు మందకొడిగా సాగుతుందని సదరు పథకం గురించి లబ్దిదారులకు అవగాహన కల్పించి పథకం అమలు వేగవంతం చేయాలని సూచించారు.ే కేవలం10వేల రూపాయలు చెల్లించడం వలన అప్పటివరకు ఎంత రుణం వున్నా అది మాఫీ అవుతుందని,కేవలం ఒక్క రూపాయి ఫీజు తో మీ ఇంటి యొక్క హక్కుపత్రాన్ని రిజిస్ట్రేషన్ దస్తావేజు తో ప్రభుత్వం అందిస్తున్నందున ఈ సదావకాశాన్ని లబ్దిదారులకు వివరించి ఓ.టి.ఎస్ పథకం వేగవంతానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న విమర్శలు అన్ని కేవలం రాజకీయ లబ్ధికోసం చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి బంధం నాగేశ్వరావు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాశినాయుడు, వ్యవసాయ మండల కమిటి చైర్మన్ కోన రామారావు, వైసిపి గ్రామ కమిటి అద్యక్షులు కావలి వాసు ,కార్యదర్శి లక్ష్మణ్ రావు తథితర్లు పాల్గోన్నారు.

# వాకర్స్ క్లబ్, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వాకర్స్ క్లబ్ విశాఖపట్నం , రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఆరిలోవ లోని తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఏర్పాటు చేశారు.విశాఖపట్నం పురప్రజలు 28వ తేది ఆదివారం ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు . ఈ శిబిరాన్ని విశాఖ నగర మేయర్ శ్రీమతి గొలగాని హరి వెంకట కుమారి చే ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ శిబిరానికి సేవాభావముతో విచ్చేయు వైద్యులు

డా. డి.డి. నాయుడు (డయాబెటిక్ స్పెసిలిస్ట్) ,డాక్టర్ శివ జి ప్రసాద్, ఎం.ఎస్. ఆర్థో, జిజె ఆసుపత్రి డాక్టర్ పి.ఎ.వి. లక్ష్మణ్ సాయి, పీడియాట్రిక్స్, (లోటస్ హాస్పిటల్) డాక్టర్ ఎల్. చంద్రశేఖర్, . ప్రొఫెసర్ గాయత్రి మెడికల్ కాలేజ్ డెంటల్ డాక్టర్ వి. సౌజన్య లక్ష్మి ,డాక్టర్. ఎన్. కృష్ణ నాయక్, పినాకిల్ హాస్పిటల్ డాక్టర్ ఆదిత్య, పినాకిల్ హాస్పిటల్ డాక్టర్ దుర్గా ప్రసాద్,, పినాకిల్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు వైద్య సేవలు అందించనున్నారు. కమల్ బైద్ ,వాకర్స్ క్లబ్స్ విశాఖపట్నం ప్రెసిడెంట్. డి విశ్వేశ్వర వర్మ విశాఖ పోర్ట్ సిటీ ప్రెసిడెంట్ ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఉచితంగా మందులు ఇవ్వబడునని తెలిపారు.

# సంపూర్ణ గహ హక్కు పథకం పేదలకు వరం

**- ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**

**- సర్పంచ్ లతో టెలీ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం కృష్ణదాస్**



శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : ప్రభుత్వం ద్వారా ఇంటి పట్టా పొందిన గృహ లబ్ధిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం వరం లాంటిదని డిప్యూటి సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పథకంలో ప్రయోజనాలపై జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాటకర్ ఆధ్వర్యంలో వేయి మందికి పైగా సర్పంచ్ లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రతి పనిలోనూ అడ్డుతగులుతున్న ప్రతిపక్షం ఈ పథకానికి కూడా దుష్ప్రచారానికి దిగడం శోచనీయమన్నారు. జిల్లాలో టిడిపి నేతలైన కళా వెంకట్రావు, కింజరాపు అచ్చంనాయుడు లాంటి వారు పేదలను డబ్బు కట్టవద్దని గ్రామాల్లో ప్రచారం చేయడాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని వారి సొంత ఆస్తిగా మార్చి, రుణం నుంచి విముక్తుల్ని చేసి, సంపూర్ణ గృహ హక్కు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేసే బృహత్తర లక్ష్యాన్ని పూర్తిచేయాలని సర్పంచులను కోరారు. పేదల సంక్షేమం కోసం జగనన్న సంపూర్ణ గహ హక్కు పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నవరత్నాలు పేదలందరికీ ఇండ్లు పథకానికి, వన్ టైం సెటిల్ మెంట్ పథకానికి ఏమాత్రం సంబంధం లేదని ఆయా లబ్ధిదారులకు విడమరచి చెప్పాలని సూచించారు. ఇంటి యజమానికి స్థిరాస్తి కింద శాశ్వత హక్కు కల్పించాలన్న ప్రధాన ధ్యేయంతో రాష్ట్రంలోని అన్ని సచివాలయాలలో కార్యదర్శులు సబ్ రిజిస్టార్ లుగా పనిచేసి అప్పటికప్పుడు సంపూర్ణ హక్కు పత్రాలను అందజేస్తారని స్పష్టం చేశారు.

### పోలీస్ స్టేషన్లో రికార్డు లు సక్రమంగా ఉండడంతో రికార్డ్ వ్రాసిన కృష్ణమూర్తి కు అభినందనలతో పాటు నగదు బహుకరించిన పాడేరు ఏయస్పి జగదీష్



అనంతగిరి (విజయభాను న్యూస్) : పాడేరు ఏఎస్‌పి ఇన్స్పెక్షన్ నిమిత్తం అనంతగిరి పోలీస్ స్టేషన్ లో విజిటింగ్ చేసి, రికార్డ్స్ అన్ని తనిఖీ చేసి,అన్ని రికార్డ్స్ సక్రమంగా ఉండడం వలన, రికార్డ్ వర్క్ చేసిన హెూంగార్డ్ కే.కృష్ణమూర్తికి ఏఎస్‌పి జగదీష్ నగదు బహుమతి ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమములో అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్,జి,డి, బాబు, అనంతగిరి,సబ్ ఇన్స్పెక్టర్,కె, రాము, పాల్గొన్నారు.

## తాగు నీరు పైపు లైన్ నిర్మాణం కొరకు 6 కోట్లు మంజూరు

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలం పరిషత్ కార్యాలయంలో జలజీవన్ మీషన్ అద్వర్యంలో ప్రతి ఇంటికి పైపు లైన్ ద్వారా ప్రజలు అందించే తాగునీరుపై సమావేశం నిర్వహించారు. 2024 సంవత్సరం నాటికి దేశంలో అన్ని ప్రాంతాలలో ప్రతి ఇంటికి నీరు అందించాలని ఆలోచన జలజీవన్ మీషన్‌పై కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గొలుగొండ ఎంపిపి గజ్జలపు మణికుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ ప్రభాకర్, గొలుగొండ మండలం జెఈ సుధీషన, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ డేవిడ్ రాజ, జలజీవన్ మిషన్ జిల్లా అధికారులు నరేష్, పి.పుల్లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### అంతరాష్ట్రాల కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ జట్టు




గొలుగొండ (విజయభాను న్యూస్) : ఒకే గ్రామానికి చెందిన నలు గురు యువకులు ఛాంపియన్ ట్రోఫీలో నిలిచారు. గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెంకు చెందిన నక్క కొండలరావు, మాకిరెడ్డి గౌతమ్‌నాయుడు, కాలింపూడి సతీష్, నక్క రామకృష్ణ రాష్ట్రం నుంచి గోవాలో నిర్వహించిన కబడ్డీ రాష్ట్ర పోటీల్లో వీరు పాల్గని మండలానికి మంచి పేరు తీసుకురావడంతో పలువురు అభినందించారు.

# విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
# పార్లమెంటులో పోరాడుతాం

గా సాగుతున్న సహాయక చర్యలకు ఏ మాత్రం అటంకం కల్గించకూడదని, సహాయక చర్యలు ఆపి అధికార యంత్రాంగం తనవెంట తిరగకూడదనే ఉద్దేశ్యంతోనే మఖ్యమంత్రి తన ఆఫీసులో ఉండి పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

దక్షిణాఫ్రికా, బోట్స్ వానా దేశాల్లో బి.1.1529 కరోనా రకాన్ని గుర్తించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లఢించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. యూరప్ లోని పలు ఎయిర్ లైన్స్ ఆ దేశాలకు సర్వీసులు నిలిపివేశాయని అన్నారు. టీకాలు తీసుకోకుండా ఉదాసీనత కనబరుస్తున్నవారు తక్షణం అప్రమత్తం కావాలని, కోవిడ్ ప్రోటాకాల్ తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.

పరిశోధన, అభివృద్ధి రంగంలో మహిళలను మరింత ప్రోత్సహించే లక్ష్యంతో భారత ప్రబుత్వం జన్మనీ దేశాల జాయింట్ వెంచర్ ఐజిఎస్ టిసి (ఇండో జర్మన్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్) డబ్ల్యుఐ ఎస్ ఈ ఆర్ (వైర్ లెస్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎమర్జెన్సీ రెస్పాండర్స్) (విసెర్) ప్రోగ్రాంను ప్రారంభించిందని అన్నారు. లేటరల్ ఎంట్రీకి అనుమతిస్తూ రూపొందించిన ఈ ప్రోగ్రాం ద్వారా మహిళా శాస్త్రవేత్తలు అకడమిక్స్ లో దీర్ఘకాలం రీసెర్చ్ స్థానంలో కొనసాగవచ్చని అన్నారు.

హర్యానాలోని డిబిటి- ఎన్ బి ఆర్ సి (నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ సెంటర్) ప్రపంచంలోనే మెట్టమెదటిసారిగా మల్టీమోడల్ బ్రెయిన్ ఇమేజింగ్ డేటా మరియు ఎనలటిక్స్ ను స్వదేశ్ పేరుతో అభివృద్ధి చేసిందని, ఈ స్వదేశ్ సహకారంతో దృవీకరించబడ్డ న్యూరో ఇమేజింగ్, న్యూరో కెమికల్, న్యూరోసైకలాజికల్ డేటా మరియు ఎనలటిక్స్ ను పరిశోధకులు పొందవచ్చని అన్నారు. బ్రెయిన్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారి చికిత్సలో ఇది ఇంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

# పారిశుధ్య కార్మికుడు మృతికి సిఐటియు సంతాపం



అచ్యుతాపురం: మడుతూరు గ్రామంలో పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తూ శనివారం అనారోగ్య కారణంగా మృతి చెందిన సి.హెచ్ చింతలయ్యకు సిఐటియు నాయకులు కూండ్రపు సోమునాయుడు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోటూరు సంజీవి మృతుని కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయంతో పాటు గ్రామస్తులు తమకు తోచిన సహాయం చేసినట్లు సమాచారం. సిఐటియు నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటంలో పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని పనంగా పెట్టి విధి నిర్వహనలో వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నిజమైన ప్రజా సేవ చేస్తున్న పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం నష్ఠపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు.

# ఘనంగా సత్యదేవుని ప్రాకార సేవ



అన్నవరం....... తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ వైభవంగా నిర్వహించారు.

ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పములతో అలంకరించి వెండి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేదపం డితుల మంత్రోచ్ఛ రణ, మంగళ, వాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పంచాయితీ నిధులు పంచాయతీ అకౌంట్ లో జమా చేయాలని
### ప్రజా ఆగ్రహ దీక్షా పంచాయతీ నిధులపై రాష్ట్రపతి, గవర్నర్ స్పందించాలి
### దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



పాడేరు (విజయభాను న్యూస్) : ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయతీలో పంచాయతీ నీధులు పంచాయితీ అకౌంట్ లో జమా చెయ్యలని డిమాండ్ చేస్తూ ప్రజా ఆగ్రహ దీక్ష చేసారు.దీక్షలో దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ భారత రాజ్యాంగం 73 అధికారణ ద్వారా సంక్రమించిన హక్కులు లను కలరాసేవిదంగా రాష్ట్రం ప్రభుత్వం వ్యవహారిస్తుంది పంచాయితీ అధికారులను త్రుంగలో తొక్కి 14,15 వ ఆర్థికసంఘం పంచాయతీ నిధులను వైసిపి రాష్ట్ర ప్రభుత్వం తీసేసుకోవటం చాలా దుర్మార్గం అని జనాభా ప్రాతిపదికన కేంద్రప్రభుత్వం గ్రామ పంచాయతీ లో అభివృద్ధి కోసం నిధులు కేటయిస్తే పంచాయతీ అభివృద్ధి విఘాతం కలిగించే విధానంగా పంచాయతీ నీధులు దారిమళ్లించారు పంచాయతీ కోసం కేటాయించిన నిధులను వెంటనే పంచాయతీ అకౌంట్ లో జమా చెయ్యాలని లేదా తిరుగుబాటు మొదలవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో సర్పంచ్ లకు జరిగిన అన్యాయలపై రాష్ట్రపతి, గవర్నర్ లు కేంద్రప్రభుత్వం జ్యోక్యం చేసుకోవాలని లేదా సర్పంచులు ఏకమై ప్రజాఉద్యమం ద్వారా ప్రభుత్వం పై తిరుగుబాటు ఉంటుందని రాష్ట్రప్రభుత్వం వెంటనే పంచాయతీ అకౌంట్ లో పంచాయతీ నిధులు జమా చెయ్యాలని లేదా న్యాయ నిపుణుల తో చర్చించి ప్రభుత్వవిధానం పై కోర్టుకి వెళ్లడం ఖాయమని రాష్ట్రం ప్రభుత్వం పంచాయతీ నీదులు పంచాయతీ అకౌంట్ లో జామా చెయ్యడంలో జాప్యం చేస్తే ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు కు ప్రజలు సిద్ధం కావాలని ఈ సందర్భంగా దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గణపతి, లొలిత్,పంచాయితీ పెద్దలు దేవేంద్రుడు, క్షేత్రపాలుడు, మాజిసర్పంచ్ చందర్రావు రామనాయుడు, వైకుంటారావు, గోపాలం, మాణిక్యం,నీలకంతం, శోభపండన్న,సుబ్బారావు, ఆనందరావు,పంచాయతీ మహిళలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టారు.

## కరోనా పై ఆయుష్ విభాగం ద్వారా విద్యార్ధులకు అవగాహన సదస్సు

అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం లో ఆరోగ్యశాఖ ఆయుష్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన మెడికల్ క్యాంపస్ లో భాగంగా శనివారం శ్రీ సత్య దేవ జూనియర్ కళాశాల నందు సుమారు 600 మంది విద్యార్థులకు,కళాశాల సిబ్బంది కి కరోనా వైరస్ పై అవగాహన నిర్వహించి ఆయుష్ 64 అను ఆయుర్వేద మందులను మరియు చ్యవన ప్రాష్ ను ప్రతి విద్యార్థి కి మరియు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమం ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆయుష్ 64,చ్యవన ప్రాష్ ను వాడడం వలన ఇమ్యునిటీ బూస్టర్ గా పనిచేసి వ్యాధినిరోధక శక్తిని పెంచి కరోనా మరియు ఇతర వ్యాధులను ఎదుర్కొనే శక్తి శరీరంలో పెరుగుతుందని తెలిపారు.అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ ఘంటసాల.వెంకట్ మాట్లాడుతూ మెరుగైన సమాజం ఆరోగ్యవంతమైన విద్యార్థుల ద్వారా ఏర్పడుతుందని ఇటువంటి మెడికల్ క్యాంపులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేస్తూ ఆయుష్ విభాగాల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మండల అధ్యక్షుడు చేసిన ప్రకటన సరికాదు

## వైసిపి మండల అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు



పరవాడ (విజయభాను న్యూస్) : జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఓటియస్) పై టీడీపి మండల అద్యక్షుడు చేసిన పత్రిక ప్రకటన పై తీవ్ర అభ్యంతరాన్నీ వైసిపి మండల అద్యక్షుడు బొద్దపు చిన్నారావు వ్యక్తం చేసారు.ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన తాలుకా అవగాహన రాహిత్యానికి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనమని ఈ మండల ప్రజలను నిరుపేదలను తప్పు దోవ పట్టించే విధంగా ఉన్నాయని బొద్దపు చిన్నారావు దుయ్యబెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి నిరు పేదలకు, పేద ప్రజలకు 1983 నుండి 2011 వరకు గృహ నిర్మాణ పథకంలో మంజూరైన రుణాలను నేటివరకు ఎంత గృహ రుణం వున్నా కేవలం పదివేల రూపాయలు చెల్లింపుతో మొత్తం రుణాన్ని మాఫీ చేయడానికి మరియు సదరు ఇంటి రుణ మాఫీ అయిన వెంటనే కేవలం ఒక్క రూపాయి ఫీజుతో ఇంటికి రిజిస్టర్ దస్తావేజులు ఇవ్వడానికి నిర్ణయించి ఈ పథకం ప్రవేశ పడితే అవగాహన లేనటువంటి టిడిపి నాయకులు వారీ యొక్క రాజకీయ దిగజారుడు తనంతో తప్పుడు ప్రకటనలు ,తప్పుడు వ్యాఖ్యలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించడం మంచి పద్దతి కాదని హెచ్చరించారు.బడుగు బలహీన వర్గాలకు నిరుపేదలకు పేద ప్రజలకు మంచి చేస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్ ని అభినందించవలసింది పోయి ఇటువంటి చౌక బారు ప్రకటనలు చేస్తున్న తెలుగు దేశం నాయకులను ప్రజలు చీకొడుతున్న, అసహ్యించు కుంటున్న వారు బుద్ధి తెచ్చుకోకపోవడం వారి దురహంకరణకు నిదర్శనమని అన్నారు.ఇటువంటి తప్పుడు ప్రకటన లు మానుకోవాలని, ప్రజలకు మంచి చేయడానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ పథకం గురించి ప్రజల్లో అవగాహన కల్పించి ప్రజలకు మేలుచేసే విధంగా కలిసిరావాలని ఈ సందర్భంగా బొద్దపు చిన్నారావు అందరికీ విజ్ఞప్తి చేసారు.

# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ప్రిన్సిపాల్

## - పటిష్ట నిర్వహణ పట్ల హర్షం



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ పి.రాజేంద్ర కర్మార్కర్

ఆంధ్రాయూనివర్శిటీ (విజయ భాను న్యూస్) : ఆంధ్ర విశ్వ విద్యాలయం పరిధిలోని బిఈడి పరీక్ష కేంద్రాలను ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్ శనివారం ఉదయం పరిశీలించారు. ఏయూ విద్యా విభాగంలో జరుగుతున్న బిఈడి పరీక్షలను ఆయన పరిశీ లించారు. ప్రశాంత వాతా వరణంలో పరీక్షలు నిర్వహిం చడం పట్ల ప్రిన్సిపాల్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ వెంట విద్యా విభాగాధిపతి డాక్టర్ టి.షారోన్ రాజు ఉన్నారు. శనివారం ఉదయం ఏయూ విద్యా విభాగంలో స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుకు, మధ్యాహ్నం నుంచి రెగ్యులర్ బిఈడి రెండో సెమిస్టర్ కోర్సుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పటిష్టంగా నిర్వహిస్తున్నారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పరీక్షలను నిర్వహించారు. నగరంలోని మూడు బిఈడి కళాశాలల విద్యార్థులకు ఏయూ విద్యా విభాగంలో పరీక్ష కేంద్రం కేటాయించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసారు.

# గ్రామదేవతల ఆరాధన పాదయాత్ర




గాజువాక (విజయభాను న్యూస్) : శ్రీ కపిళేశ్వరానందగిరి స్వామీజీ గాజువాక నియోజకవర్గంలో కే.ఎన్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో శనివారం గూటూరు శంకరరావు అధ్యక్షతన కొత్తగాజువాక రైతుబజారు వద్ద గల వినాయక ఆలయం వద్ద పూజలు చేసి పాదయాత్ర ప్రారంభించి పాతగాజువాక శ్రీ కుంచమాంబ ఆలయం వరకు పాదయాత్ర చేసారు. సనాతన హిందూ దర్మాన్ని కాపాడుకోవలసిన బాద్యత మనందరిపైన వుందని గుర్తుచేసారు. ఆలయాలకు వెల్లిన భక్తులు మన కుటుంబంతో పాటు మన దర్మం కూడ బాగుండాలని కోరుకోవాలని పిలుపునిచ్చారు. 20 రోజుల పాటు గాజువాక అన్ని వార్డులలో గల గ్రామ దేవతల ఆలయాలను స్వామీజీ వారు సందర్శించి హెూమాలను నిర్వహిస్తారని కరణంరెడ్డి నరసింగరావు చెప్పారు. కార్యక్రమంలో బాటా శ్రీను , సిరసపల్లి నూకరాజు ,బొండా యల్లాజీ రావు శ్రీదేవి, పుష్పలత,భువనేశ్వరి,అమ్మబాస్కర్, నాగేశ్వరరావు,సత్తిబాబు,సోమశేఖర్ ,కరణం వెంకటరావు, బెన్నీకుమార్, కరాటే శరత్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల నాడు-నేడు పనులపై విచారణ



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : తెనుగుపూడి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన నాడు నేడు పనులపై విచారణ జరిగింది. వీటితోపాటు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఏర్పాటు, పాత భవనాల తొలగింపుపై పలు ఆరోపణలు రావడంతో సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి విచారణకు ఆదేశించారు. దీంతో గతంలో ఒక విచారణ కమిటీ రాగా శనివారం తాళ్లపాలెం బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం.మాణిక్యం కె.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మరలా విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా విచారణాధికారి మాణిక్యం మాట్లాడుతూ నాడు-నేడు పనులకు సంబంధించి రికార్డులు తనిఖీ చేశామన్నారు. తల్లిదండ్రుల కమిటీ ఏర్పాటు లో ముగ్గురు మహిళలకు భాగస్వామ్యం కల్పించాల్సి ఉందని అయితే మహిళలు ఆ బాధ్యతలు చేపట్టేందుకు ముందుకు రాకపోవడంతో వారి రాతపూర్వకంగా ఆమోదం తెలపడంతో ఆ స్థానంలో పురుషులను ఎంఈఓ సమక్షంలో నియమించారు. పాత భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పాటు వర్షాల కారణంగా అవి కుప్పకూలిపోయాయని, కోవిడ్ సెంటర్ ఏర్పాటులో భాగంగా స్థానిక తహసీల్దార్ సమక్షంలో శిథిలాలను తొలగించామని ప్రిన్సిపాల్ విక్టర్ పాల్ విచారణ అధికారులకు తెలిపారు. విచారణ నివేదికను రాష్ట్ర కార్యదర్శి అందజేయనున్నట్లు విచారణ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మా భూములను 4 (1) లో తొలగించి ఆన్‌లైన్లో నమోదు చేయాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : : మా భూములను 4 (1) లో తొలగించి రెవిన్యూ రికార్డుల ఆన్ లైన్లో నమోదు చేయాలని భూ యజమానులు డిమాండ్ చేశారు . శుక్రవారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో భూ యజమానులు సమావేశమయ్యారు. పూడిమడక గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న భూములను 4 (1) లో నమోదు చేశారని తమ భూములను తమకు అప్పగించాలని, పరిశ్రమలకు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని హెచ్చరించారు . తమ సమస్యలపై గత 11 సంవత్సరాల నుండి ఏపిఐఐసి , తహశీల్దార్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో....

ఉమ్మిడి అప్పారావు, మేరుగు మేరుగు ప్రవీణ్ కుమార్, మేరుగు రాజు ఉమ్మిడి జగన్, యజ్జల రమణ, మేరుగు ప్రవీణ్ కుమార్, మేరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హాస్పిటల్‌లో జాతీయ అవయవ దాన దినోత్సవం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జాతీయ అవయవ దాన దినోత్సవాన్ని శనివారం విశాఖ రామనగర్ కేర్ హాస్పిటల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ ఎ.వి. వేణుగోపాల్ మాట్లాడుతూ మరణించిన తర్వాత అవయవాలను దానం చేస్తామని ప్రతిజ్ఞ చేసేలా వ్యక్తులు, కుటుంబాలు మరియు సంస్థలను ప్రేరేపించాలని మరియు అవయవ దానం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని కోరారు.అవగాహన లేకపోవడం, అపోహల వల్ల చాలామంది అవయవ దానానికి ముందుకు రావడంలేదన్నారు.తమ కుటుంబ సభ్యుల అవయవాలను మానవత్వంతో దానం చేసిన వ్యక్తులు సమాజానికి మూలాధారమన్నారు. ప్రజలందరూ అవయవదానానికి ముందుకు వచ్చి తమ సామాజిక బాధ్యతను నెరవేర్చాలని డాక్టర్ ఎ.వి. వేణుగోపాల్ పిలుపునిచ్చారు.కేర్ హాస్పిటల్స్ హెచ్సీసీఓ విశ్వజీత్ కుమార్ మాట్లాడుతూ ఇతరులకు ప్రాణం పోయడానికి తమ అవయవాలను దానం చేసిన మహనీయులకు మరియు వారి కుటుంబాల వందనం అన్నారు.తమ అమూల్యమైన త్యాగం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న కొందరి జీవితాలల్లో వెలుగులు నింపారని కొనియాడారు.ఎటువంటి అపోహలకు తావివ్వకుండా అవయవదానానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అవయవదానం చేసిన 10 మంది అవయవ దాతల కుటుంబాలను డాక్టర్ ఎ.వి.వేణుగోపాల్‌తో కలిసి విశ్వజీత్ కుమార్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవయువ మార్పిడి గ్రహీతలు పాల్గొని అవయవ దాతల కుటుంబాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# హాస్టల్ బాలికలకు సబ్బులు నూనెలు ఉచితంగా పంపిణీ

## విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్) : సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలికల వసతి గృహం (పాల్ఘాట్ సెంటర్)లో నూట పది మంది కి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సుబ్బులు నూనెలు షాంపులు ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఏ ఎస్ డబ్ల్యు ఓ అడిదెల బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ లక్ష్మణరావు ఏరియా ఆసుపత్రి నర్సింగ్ సూపర్డెంట్ పద్మావతి పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏరియా ఆసుపత్రి నర్సింగ్ సూపర్డెంట్ పద్మావతి తన సొంత నిధులతో ఈ సబ్బులు నూనెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠిక ను చదివి వినిపించారు.

రాజ్యాంగ హక్కులను ఫలితాలను పొందా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి వసతి గృహ సంక్షేమ అధికారి రామసత్యనారాయణ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.




### అవంతీ కళాశాలలో

# 60వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ముగింపు




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : తగరపువలసలో ఉన్న అవంతి కళాశాలలో అవంతి గ్రూప్ కళాశాల విద్యార్థులు 60 వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఫార్మాసిస్టులు ఇండియాలో ఆరోగ్య వంతమైన ప్రజలను తయారు చేయడానికి ప్రయత్నం చేసేవిధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా క్వాలిటీ, లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఎ.లీలారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫార్మసీ రంగానికి ఇటీవల కాలంలో చాలా ప్రాముఖ్యత పెరిగిపోయిందనీ అన్నారు. గత రెండు సంవత్సరాలు క్రితం కరోనా ప్రపంచం ను అల్లాడించిందనీ,అలాంటి సమయంలో లాక్ డౌన్ లో ప్రతీ ఒక్క రంగం వారు ఇళ్ళకే పరిమితయ్యారనీ తెలిపారు. అలాంటి సమయంలో ఫార్మసీ రంగం మాత్రం పనిచేసిందనీ అన్నారు. విద్యార్థులు ఫార్మసీ రంగంలో అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను చేరుకోవాలనీ కోరారు. అదేవిధంగా ఫార్మసీ గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలనీ కోరారు. విశిష్ట అతిథి ఎ.యు.సి.ఓ.పి.ఎస్ ప్రి న్సిపాల్ ప్రొఫెసర్ వై.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో ఫార్మసీ రంగంలో ఉద్యోగాలకు కొదవ లేదని కానీ వాటిని సాధించడానికి గల నైపుణ్యాన్ని విద్యార్థులు సంపాదించాలని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎ.యు.సి.ఓ.పి.ఎస్ %ఉ% ఎ.ఐ.పి.ఎస్ సైంటిస్ట్ ఎమిరేటర్స్ పార్మర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సత్యనారాయణ, ఎ.ఐ.పి.ఎస్ కన్వీనర్ డాక్టర్. ఎం.బి.వి రాజు, అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### పురాతత్వాన్ని తవ్వితీద్దాం

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్‌స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

# ఘనంగా బొద్దపు చిన్నారావు జన్మదిన వేడుకలు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ పార్టీ ఆఫీసులో మండల పార్టీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ మరియు జడ్పిటిసి పియస్ రాజు అద్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు..అనంతరము అయనకు జన్మధిన శుభాకాంక్షలు తెలియపరిచారు.. ఈకార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శీ చుక్కరామునాయుడు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి శేఖర్ ,పెందుర్తి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పైల జూనియర్ అప్పలనాయుడు, బుగిడి గోవింద్ ,పైల టివి అప్పారావు, పైల హరేష్ తథితర్లు పాల్గొన్నారు.

## చిల్లపేట లో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన గాడు చిన్ని కుమారి లక్ష్మి



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జీ వి ఎం సి భీమిలి జోన్ రెండవ వార్డ్ చిల్ల పేట లో బాల వికాస "స్వచ్ఛంద సంస్థ మరియు 2వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి గాడు చిన్నికుమారి లక్ష్మి గార్ల ఆర్థిక సహకారంతో సుమారు 8లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయగా 2వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి గాడు చిన్నికుమారి లక్ష్మి ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో బాల వికాస సంస్థ సీనియర్ మేనేజర్ కె. ప్రతాప్ రెడ్డి ,ప్రాజెక్ట్ కో. ఆర్డినేటర్ వై. బాలమోహన్ రెడ్డి , కో. ఆర్డినేటర్ కె. అబ్బులు, హెచ్ డి బి మేనేజర్ గోపీచంద్, మరియు తెలుగుదేశం నాయకులు చిల్ల అప్పలరెడ్డి సార్, చిల్ల మణిరెడ్డి, కొసన సూరిరెడ్డి, చిల్ల అప్పల సూరిరెడ్డి, నీలాపు త్రినాథ రెడ్డి, వైయస్సార్ యూత్ ప్రెసిడెంట్ బింగి హరి కిరణ్ రెడ్డి, సరగడ శివా రెడ్డి, చేట్ల కోటేశ్వరరావు, చిల్ల సూరిరెడ్డి చిల్ల మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

## మఖా నక్షత్రం సందర్భంగా సత్య దీక్షా పరులకు వస్త్రములు పంపిణీ



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లోశ్రీ స్వామివారి "మఖా నక్షత్రం" సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యులు పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్,దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్,దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర. త్రినాధరావు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు, గిరిజన భక్తులకు శ్రీ స్వామి వారి సత్య దీక్ష మాల ధారణ ప్రోత్సాహకముగా అందించుటలో భాగంగా, గిరిజన ప్రాంత ప్రజలకు "పవనగిరి స్వామీజీ" అడ్డతీగల వారి ఆధ్వర్యంలో , అడ్డతీగల,మారేడుమిల్లి, చింతలూరు మొదలగు గ్రామాలలో గల గిరిజన భక్తులకు సుమారు 500 మందికి ఉచితంగా దీక్ష వస్త్రములు,తులసి మాలలు ఇచ్చి సత్య దీక్షలు తీసుకొను విధముగా ప్రోత్సహించుట జరిగింది.ఈ సందర్భంగా గతంలో దీక్ష తీసుకున్న గిరిజన దీక్షాపరులుకు శనివారం మాల విరమణ కారణంగా సుమారు 1200 మందికి రాత్రి అల్పాహారం,వసతి మరియు సామూహిక వ్రతములు ఏర్పాటు చేసి శ్రీ స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి ప్రసాదం వితరణ చేశారు.

## కవి సమయం

### సత్పురుషులు

తమ పనులను కూడా విడిచి
పరుల కార్యములను చేయువారు సత్పురుషులు
తమకు కార్యభంగము కలుగక
పరుల కార్యములను చేయువారు మధ్యములు
తమ కార్యముల కొరకు
పరుల కార్యములను భంగం చేయువారు రాక్షసులు
తమకు ఏ ప్రయోజనం లేకున్నా
పరుల కార్యములను భంగం చేయువారు నామరహితులు
పుట్టలోని చెదవలె నిరర్థకులు
అతి పవిత్రము, నశ్వేరము, దుర్లభము
మానవ జన్మకు సార్థకము, దివ్యత్వము
చేకూర్చుకొనుటయే మన కర్తవ్యము

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : కార్తీక ; తిథి : నవమి రా.12.09; పుబ్బ సా.5.47; వ.రా.12.56 ల 2.31.

ఆదివారం 28-11-2021

a **మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు.b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం.C **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం.d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి.
e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి.f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు.g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం.h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు.i**ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి.j**మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ధాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది.L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాలికలు సిద్ధం చేస్తారు. ప్రత్యర్థులు ఎత్తులు తెలిసేదాకా మీ నిర్ణయాలను వెల్లడించక పోవడం శ్రేయస్కరం.వ్యాపారాల అభివృద్ధికి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు సత్ఫలితాలను ఇస్తాయి,

# నర్మదా, సోన్ నదుల జన్మస్థలం అమర్‌కంటక్



## సంకీర్తన

మధ్య ప్రదేశ్ రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తున్న పవిత్ర జీవ నది నర్మదా. నర్మదాతో పాటుగా సోన్ నదుల జన్మస్థలం అమర్‌కంటక్. ఉత్తర భారతాన్ని దక్షిణాది విడగొడుతున్న పర్వత సానువైన వింధ్యలోని ప్రాంతం అమర్‌కంటక్. హిందువులు పవిత్ర క్షేత్రంగా పేర్కొనే దానిలో అమర్‌కంటక్ ఒకటి. అన్ని నదులు కంటే భిన్నంగా తూర్పు నుంచి పడమరకు ప్రవహించే అతిపెద్ద నదుల్లో ఒకటి నర్మదా. ఇక్కడే ఉద్భవించిన సోన్ నది మాత్రం తూర్పు ముఖంగా ప్రవహిస్తుంది. అడవుల మధ్య ఉన్న ప్రాంతం కావడంతో పచ్చదనంతో కళకళలాడుతుంది అమర్‌కంటక్. మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌ల మీదగా 1,312 కి.మీ. మేర ప్రవహించి అరేబియా సముద్రంలో సంగమిస్తుంది. నర్మదా సంగమ ప్రాంతం గుజరాత్‌లోని భారూచ్‌కు 50 కి.మీ. దూరంలో ఉంది. మనదేశంలో ఐదో అతిపెద్ద నది నర్మదా. దేశంలోని అన్ని నదులు తూర్పు వైపుకు ప్రవహిస్తుంటే నర్మదా, తపతి, మాహిలు మాత్రం పడమర దిశగా ముందుకు సాగుతాయి. నర్మదా నది వల్ల ఎక్కువ లబ్ది పొందేది మధ్య ప్రదేశ్. నర్మదకు 41 ఉపనదులు ఉన్నాయి. సాత్పూరా పర్వత శ్రేణిలో జన్మించినవి 22 నదులు కాగా, మిగిలిన 19 నదులు వింధ్య లోవి. భారతదేశం లోని పవిత్ర పంచ జీవ నదుల్లో నర్మద ఒకటి. మిగిలినవి గంగా, యమునా, గోదావరి, కావేరి. విష్ణు పాదోద్భవి అయిన పవిత్ర గంగానదిలో ప్రతి ఏడాది కోట్లాది జీవరాశులు స్నానం చేయటంవల్ల అపరిశుభ్రం అవుతుంది. గంగా మాత తిరిగి పవిత్రంగా మారాలంటే నర్మదలో స్నానం చేయమని పరమ శివుడు ఆమెను ఆదేశించాడు. నర్మదా నది పవిత్రత, ప్రాముఖ్యత గురించి రామాయణం, మహాభారతాలతో పాటుగా వాయు, స్కంధ పురాణాల్లో వివరించారు.

### ప్రముఖ పుణ్యక్షేత్రాలు

#### అమర్‌కంటక్

నర్మదా నది జన్మించిన ప్రాంతం అమర్‌కంటక్. వింధ్యా-సాత్పూరా పర్వత శ్రేణులను కలిపే మైకాల్ పర్వతాల్లోని ప్రాంతం అమర్‌కంటక్. ఈ ప్రాంతం సముద్రమట్టానికి 1067 మీటర్లు ఎత్తున ఉంది. ఇక్కడ ఉన్నటువంటి నర్మదా నది దేవాలయాన్ని నాగపూర్ భోన్స్‌లే రాజులు నిర్మించారు. బాఘేల్, కల్చూరీ వంశ రాజులు అమర్‌కంటక్‌లో అనేక దేవాలయాలు నిర్మించారు.

#### ఓంకారేశ్వర్

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటి ఓంకారేశ్వర్. ఇక్కడ వెలసిన శివుడు పేరు ఓంకారేశ్వరుడు.

#### మహేశ్వర్

దక్షిణ అవంతి రాజ్య పరిధిలోని ప్రాంతం మహిషసతి. మహాభారతం, రామాయణంలలో దీని గురించి ప్రస్తావన ఉంది. ఇక్కడి దేవుడి పేరు మహేశ్వరుడు. మహిషసతిని ప్రస్తుతం మహేశ్వర్‌గా పిలుస్తున్నారు.

#### ఎలా చేరుకోవాలి

విమాన మార్గం : జబల్‌పూర్ (228 కి.మీ.), రాయ్‌పూర్ (230 కి.మీ.) సమీపంలోని విమానాశ్రయాలు.
రైలు మార్గం : పెండ్రా రోడ్ సమీపంలోని రైల్వే స్టేషన్. అమర్‌కంటక్ నుంచి 42 కి.మీ. దూరంలో ఉంది పెండ్రా రోడ్. కత్ని-బిలాస్‌పూర్ మార్గంలో ఉంది పెండ్రా రైల్వే స్టేషన్.
రహదారి మార్గం : జబల్‌పూర్ (228 కి.మీ.), రాయ్‌పూర్ (230 కి.మీ).

# మానవ అక్రమ రవాణాను నివారించాలి

**- రైడ్ ఫర్ చేంజ్ సైకిల్ యాత్ర ప్రారంభం - ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**


సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్) మానవ అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నియంత్రించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం నుంచి మానవ అక్రమ రవాణా నియంత్రణపై అవగాహన కల్పిస్తూ విశాఖ నుంచి భువనేశ్వర్, భువనేశ్వర్ నుంచి విశాఖ వరకు నిర్వహిస్తున్న సైకిల్ యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం నింపడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. రైడ్ ఫర్ చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా 14 రోజుల్లో 1400 కిలోమీటర్ల దూరాన్ని యువత సైకిల్‌పై ప్రయాణిస్తూ మానవ అక్రమ రవాణా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తారు. అంతకుముందు ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో ఏయూ ఏంటి హ్యూమన్ ట్రాఫికింగ్ క్లబ్ వలంటీర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలను, మానవ అక్రమ రవాణాలను నివారించడానికి యువత చైతన్యవంతం కావడం ఎంతో అవసరమన్నారు. యువత సమాజంలో ప్రజలకు పూర్తిస్థాయిలో చైతన్యవంతం చేసే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, స్వతంత్ర్య సేవా సమితి నిర్వాహకులు ప్రజ్ఞాన్ కుమార్, రెడ్ రోప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ క్రిసోలైట్ సన్మండ, స్వాంతన సేవా సమితి సలహాదారు డాక్టర్ ప్రమీళ, అన్నె గ్రేస్ డ్రెజ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇం ఇండియా మేనేజర్ కెప్టెన్ దివాకర్, వైజాగ్ ఎన్‌జిఓ ఫోరం చైర్మన్ నరవ పక్రాశ రావు తదితరులు ప్రసంగించారు.

# కాశీపురం సంఘటనపై పోలీసులు ప్రత్యేక నిఘా



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని కాశీపురం లో వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు విషయంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడారు. ఈ సంఘటనలో రెండు రాజకీయ పార్టీల మధ్య నెలకొన్న వివాదానికి సంబంధించి కోర్టు ఆదేశానుసారం ప్రతి ఒక్కరు నడుచు కోవాలన్నారు. గొడవలు సృష్టించి శాంతిభద్రత లకు విఘాతం కల్పించాలని ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. అనుమతులు లేకుండా గ్రామంలో ర్యాలీలు, ధర్నాలు చేపట్టిన కేసులు నమోదు చేస్తామన్నారు. ఇరువర్గాలు సంయమనం పాటించి శాంతియుతంగా సమస్య పరిష్కారానికి కృషి చేసి పోలీసులకు సహకరిం చాలన్నారు. ఈ వివాదం కోర్టులో ఉన్నందున కోర్టు తీర్పుని గౌరవించి దానికి అనుగుణంగా ఇరువర్గాలు నడుచుకోవాలన్నారు. ప్రస్తుతం కాశీపురం లో పోలీస్ పికెట్ ని కొనసాగిస్తున్నామన్నారు. ఆయన వెంట ఎస్ఐ పి. సింహాచలం ఉన్నారు.

## కొట్టగుళ్ళి బొంజుబాబు మరణం

# మా కుటుంబానికి తీరని లోటు

**పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి**



పాడేరు (విజయభాను న్యూస్) : గౌరవ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పెద నాన్న గారైన కొట్టగుళ్ళి బొంజుబాబు ఇటివల స్వర్గస్తులైనారు. వారి మరణం మా కుటుంబానికి తీరని లోటని తెలియజేసారు. పాడేరు ఎమ్మెల్యే శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గారు. ఈ సందర్భంగా పాడేరులోని వారి స్వగృహం వద్ద శ్రీ కొట్టగుళ్ళి బొంజుబాబుగారు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యు లతో మాట్లాడుతూ. మీకు ఏ కష్టం వచ్చిన నేనున్నానని మరిచిపో వద్దని ఆ కుటుంబానికి భరోసా నింపారు.ఈ కార్య క్రమంలో గౌరవ ఎ.పి.మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నర్సింగరావు పాల్గొన్నారు.

# నేచర్ సంస్థ ఆధ్వర్యంలో

## గుమ్మ పంచాయితీ గ్రామ సచివాలయం సిబ్బందితో ప్రభుత్వ పథకాలపై ముఖాముఖి





అనంతగిరి (విజయభాను న్యూస్) : మండలం గుమ్మ పంచాయితీ గ్రామ సచివాలయంలో నేచర్ స్వచ్ఛంద సంస్థ గ్రామ సచివాలయం సిబ్బంది వాలంటీర్లు మరియు వార్డు నెంబర్లతో ప్రభుత్వ పథకాల పై ముఖాముఖి మరియు పీసా కమిటీ చట్టం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ సర్పంచ్ కే బి రాములమ్మ మరియు సెక్రెటరి లావణ్య య య హాజరయ్యారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని హాజరైన ప్రభుత్వ అధికారులకు స్వచ్ఛంద సంస్థ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. కరోనా వ్యాక్సినేషన్ కూడా గుమ్మ పంచాయతీలో నూరు శాతం జరగాలని తెలిపారు. సెక్రెటరీ లావణ్య మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి అంటే నేచర్ లాంటి స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా ఉండాలని అదేవిధంగా వాలంటీర్లు వార్డు మెంబర్లు కూడా నిరంతరం కృషి చేస్తూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో సహకరిస్తున్నారని తెలిపారు. నేచర్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ పట్నాయక్ మాట్లాడుతూ గిరిజన వారిది ప్రాజెక్టు లో భాగంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ గ్రామ సభల్లో భాగస్వామ్యంతో ప్రజల సమస్యలను గ్రీవెన్స్ రూపంలో కూడా ప్రభుత్వానికి తెలియజేస్తూ అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించే విషయంలో తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.అలాగే స్టేట్ గ్రీవెన్స్‌ను కూడా ఉపయోగించుకుంటూ అమ్మఒడి,రైతు భరోసా, చేయూత బియ్యం ఆర్ ఓ ఎఫ్ ఆర్ .తదితర పథకాలపై గ్రీవెన్స్ కూడా పెట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా చంద్రరావు మాట్లాడుతూ గుమ్మ పంచాయతీలో నూరు శాతం కోవిడ్ వ్యాక్సిన్ జరిగేలా కృషి చేస్తున్నామని దానికి పంచాయతీ ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాజరైన సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ రాజ్ సభ్యులు గ్రామస్తులు కరోనా కట్టడికి నూరుశాతం కృషి చేస్తామని అలాగే నేచర్ సంస్థ లాంటి పెద్ద పెద్ద సంస్థలు సహాయం ఎప్పుడూ తమకు ఉండాలని కోరారు.

# డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రజలు సహకరించాలి

**జీవియంసి 35వవార్డు వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శనివారం జీవీఎంసీ 35 వ వార్డు గాజుల వీధి కూడలిలో మసీదు దగ్గర కాలువలు మరమ్మతు లకు గురవడాన్ని రోజువారీ వార్డు పర్యటనలో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు గుర్తించి జీవీఎంసీ అధికారులకు సమాచారమిచ్చారు. వెంటనే మరమ్మతులు చేయించి నీరు ప్రవహించేలా కాలువలు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరిచేందుకు ప్రజలు సహకరిం చాలని కోరారు. అడ్డుగా నిలిచిన స్క్రాప్ సామాగ్రి, రోడ్డు,కాలువల పై తొలగించి సహ కరించాలని కోరారు.

వార్డు ప్రజల సంక్షేమ కోసం నిరంతరం కృషిచేస్తున్న విల్లూరికి స్థానిక ప్రజలు అభినందించారు.ఈ పర్యటనలో జోన్4 జోనల్ కమిషనర్,జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది,వార్డ్ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం బీజేపీ ఆధ్వర్యంలో వస్త్ర మరియు వస్తు సేకరణ



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు వరద బాధితుల సహాయార్థం నిధి, వస్త్ర మరియు వస్తు సేకరణ కార్యక్రమం లో బాగంగా బి. జె. పి పార్టీ తరుపున ఆనందపురం మండలంలో వెల్లంకి గ్రామంలో, బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి, పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, విశాఖ జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు,మాద బత్తుల బుజ్జి, ఆధ్వర్యంలో, ,బియ్యము, పాత వస్త్రములు, దుప్పట్లు సేకరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్మోర్చా కార్యదర్శి, గండి లక్ష్మి రావు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ రాజ్ విస్తరణ చట్టం పై అవగాహన సదస్సు

అనంతగిరి (విజయభాను న్యూస్) : మండలంలో గుమ్మ పంచాయితీ కేంద్రంలో నేచర్ గిరి నేస్తం ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానికవార్డ్ సభ్యులు,సచివాలయసిబ్బంది,వాలంటీర్ మొత్తం 32 మందికి పంచాయితీ రాజ్ విస్తారణ చట్టము పై అవగాహన లో భాగంగా గిరిచైతన్య స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి చంద్రరావు చే గ్రామసభ ముఖ్య ఉద్దేశం,5వసెడ్యూల్డ్ ప్రాంత ప్రత్యకతలు, సమస్య పరిస్కారం విధానము ప్రభుత్వపథకాలు లబ్ది చేకూరే విధానం ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములమ్మ కార్యదర్శి లావణ్య డి ఏ జ్యోతి గంగరాజు దేముడు నేచర్ సిబ్బంది అద్దు పట్నాయక్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో క్విజ్ పోటీల్లో మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక మునిసిపల్ హైస్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చెట్టి సింహాచలం విశాఖ జిల్లా శిక్షణా సంస్థ (%ఐ×జు%) వద్ద జరిగిన రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల స్థాయిలో క్విజ్ పోటీల్లో గెలుపొందిన మునిసిపల్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులు ఏకేశ్వరి,ధనరాజ్ యోగేష్ .ఎస్సే రైటింగ్ లో 2వ బహుమతి గెలుపొందిన వై భారతి, వకృత్వ పోటీల్లో మూడవ బహుమతి పొందిన పూజితను అభినందించారు.ఈ సందర్భంగా సింహాచలం మాట్లాడుతూ పాఠ్యాంశం తోపాటు ఇతర అంశాల పైనా విద్యార్థులు ఈ విధంగా దృష్టి పెడితే విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్తారని ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకొని అతనిలా విద్యార్థులు తయారవ్వాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ అల్లాడి శ్రీనివాసరావు, అశోక్ ,సి ఆర్ పి వంశీదర్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల యజమాన్యాలు కృషి చేయాలి



అచ్యుతాపురం : గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల యజమాన్యాలు కృషి చేయాలని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు . శనివారం మండలంలో మోసయ్యపేట పంచాయతీలో పారిశుధ్య పనులు చేపట్టేందుకు లారెస్ ల్యాబ్ అందించిన ట్రాక్టర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు . అంతక ముందు మండల కార్యలయంలో నూతనంగా ఎంపికైన వాలంటీర్లకు నియామకపత్రాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన బుజ్జి సంధ్య , జడ్పీటిసీ లాలం రాంబాబు , కో - జడ్పీటిసీ నర్మాల కుమార్, వైస్ ఎంపీపీ వాసుపల్లి పద్మ శ్రీనివాసరావు , సర్పంచ్ లు కూండ్రపు విమలనాయుడు, పంచదార్ల పైడిరాజు , దేశంశెట్టి శంకరరావు , ఎంపీటీసి లాలం శ్రీను , వైసిపి నాయకులు వడిశల శ్రీనివాసరావు, పోలవరపు పారునాయుడు , కొమ్మోజు ఈశ్వరరావు , సూరాడ ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# బోర్ వెల్ ఏర్పాటు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) :జీవీఎంసీ భీమిలి జోన్ 1వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని.పద్మావతి రామునాయుడు చొరవతో తగరపువలస మురికివాడల్లో స్థానిక బంతాట మైదానంలో బోర్ వెల్ ఏర్పాటు చేసారు స్థానిక మహిళలు మాట్లాడుతూ ఏ సమస్యను అయిన మంత్రి తక్షణమే చొరవ తీసుకొని పరిష్కరం చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు కి , మరియు జీవీఎంసీ 1వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని.పద్మావతి రామునాయుడు లకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సాయం



గొలుగొండ (విజయభాను న్యూస్) : గ్రామంలో పేద ప్రజలు ఎవరు మృతి చెందిన దహన సంస్కారం నిమిత్తం తన వంతు సాయంగా మూడువేల రూపాయలు సొంత సొమ్మును చిన్నయ్యపాలెం సర్పంచ్ సింగంపల్లి రాజేశ్వరి అందజేశారు. గొలుగొండ మండలంలో నూతన పంచాయతీగా ఏర్పడిన చిన్నయ్యపాలెం గ్రామ పంచాయతీకి ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికైన సర్పంచి రాజేశ్వరి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో హరిజన, గిరిజన కులాలతో పాటు వెనుకబడిన వర్గాల వారు కూడా ఉండటంతో వీరిలో పేదవారు అయిన ఆ ఇంట మరణం సంభవించినట్లు అయితే దహన సంస్కారాల కోసం ఆ కుటుంబం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించుకున్నట్లు సర్పంచ్ సింగంపల్లి రాజేశ్వరి తెలిపారు. ఈ మేరకు 50 వేల రూపాయలను బ్యాంకు అకౌంట్‌లో ఉంచడం జరుగుతుందని, ఈ సొమ్ము నుంచి మూడు వేల రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుం దన్నారు. గ్రామానికి చెంది ఇటీవలే మృతి చెందిన కూడా రమణమ్మ భర్తకు శనివారం సర్పంచ్ కుమారుడు సింగం పల్లి నాయుడు మూడు వేల రూపాయలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్య దర్శి రఘు, వైసిపి నాయకులు పోతల వెంకు నాయుడు, సింగంపల్లి చిన్నయ్య నాయుడు, ఉప సర్పంచ్ రాజు, పలువురు వార్డు మెంబర్‌లు పాల్గొన్నారు.

# దేశపాత్రునిపాలెంలో అజయ్ రాజ్ పర్యటన



పరవాడ (విజయభాను న్యూస్) : జివిఎమ్సి 79వ వార్డ్ దేశపాత్రుని పాలెం గ్రామం లో శనివారం అజయరాజ్ పర్యటిం చారు. ఈ పర్యాటక ముఖ్య ఉద్దేశం గత 15-20 సంవత్సరాల నుంచి పూరి గుడిసెల్లో ఉన్నవారికి పవర్ గ్రిడ్ సంస్థ వారు కోర్టు నోటీసులు పంపించారు. అక్కడ ఉన్న వారంతా కలిసి పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ ని కలిసి విన్నవించు కున్నారు. అదీప్ రాజ్ ఆదేశాల మేరకు పెందుర్తి నియో జకవర్గ ఇంచార్జ్ అజయ రాజ్ పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యను త్వరలో ఎమ్మెల్యే పర్యటించి సంబంధిత అధికారులుతో మాటలాడి పరిష్కరిస్తారు అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డ్ వైస్సార్సీపీ ఇంచార్జి అప్పికొండ మహాలక్ష్మి నాయుడు , రాష్ట్ర సిఇసి సభ్యులు పైలా శ్రీనివాస్ రావు , పరవాడ జడ్పిటిసి పి.యస్ రాజు, స్థానిక 79వ వార్డు సీనియర్ నాయకులు కాసు అంజిరెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్ బొద్దపు చిన్నా రావు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 188.5 ఎకరాల్లో ఉన్న గంజాయి తోటలు ధ్వంసం



విశాఖరూరల్ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో "ఆపరేషన్ పరివర్తన" కార్యక్రమంలో భాగంగా శనివారం గూడెంకొత్తవీధి మండలం, జీకే వీధి మండలం జెర్రీలా పంచాయతీ లో పనసపల్లి, నిట్టమామిడిపాలెం, జెర్రీలా, వంతాడపల్లి గ్రామాలలో మరియు వంచుల పంచాయితీ లో అడపరాయి గొంది, లబ్బగుంట, గైగంపల్లి, కొండకించంగి కడుగుల గ్రామాల్లో 83 ఎకరాల్లో గంజాయి పంట ను ధ్వంసం చేశారు.డుంబ్రిగుడ మండలం, గసభ పంచాయతీ కుడా , కుసుమకాండ, లోగిలి, సిమిలిగుడ, సోవ్వ పంచాయతీ సమిడిపాడు, సాగిరివలస మరియు కలసబంద గ్రామాల్లో మొత్తం 105.5 ఎకరాల గంజాయి తోటలను ధ్వంసం చేశారు. విశాఖపట్నం జిల్లాలో మొత్తం 188.5 ఎకరాల్లో ఉన్న గంజాయిని జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు ఐపిఎస్., ఎస్.ఈ.బి, జె.డి ఎస్.సతీష్ కుమార్ ఐపిఎస్., వారి ఆదేశాలు మేరకు ఎస్.ఈ.బి ఇతర శాఖల అధికారుల సమన్వయంతో, సి.ఐ., జి.కె.వీధి, జి.అశోక్ కుమార్, ఎస్సైలు షేక్ షమీర్, కె.సంతోష్ కుమార్, ఎక్సైజ్ ఈ ఎస్ అవులయ్య, ఏఈఎస్ బివి.రాజు తదితరులు గంజాయి ధ్వంసంలో పాల్గొన్నారు.

# గుమ్మపంచాయతీ లో సమస్యలు

## శాసన సభ్యులు ఫాల్గుణ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారానికి కృషి

### మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం గుమ్మ పంచాయతి లో మండల పార్టీ ప్రెసిడెంట్ శెట్టి.అనంద్ పర్యటించి పంచాయతీ పరిదిలో గల పలు గ్రామాలు చెరుకుబిడ్డ, కరివేసు గుమ్మ, నిమ్మవూట గ్రామాలను సందర్శించి అక్కడున్న సమస్య లు తెలుసుకొని శాసనసభ్యులు ఫల్గుణకి దృష్టిలో పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

1)పాఠశాల లో ఉపాధ్యాయుల పనితీరు తెలుసుకొని మనపిల్లలకు మనమే మంచి చదువు లు అందించాలని ఉపాధ్యయులకు సూచించారు. 2)త్రాగు నీటి సమస్య కోసం మాకునన్న నిధుల్లోమీకు ఎంతో కొంత ఇస్తానని హామీ ఇచ్చారు. 3) రహదారుల సమస్యలు కూడ శాసన సభ్యుల చెట్టి ఫాల్గుణ తో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమమునకు...

సర్పంచ్ కురిడ బొయిన రాములమ్మ పెదబిడ్డ సర్పంచ్ పెంటమ్మ యువ నాయకులు గంగరాజు, క్రిష్ణమూర్తి, శ్రీను,వంశి వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందించాల్సిన బాధ్యత 'యుసిడి' దే

## - నగర మేయర్ గొల్లగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రభుత్వ పథకాలు అందించాల్సిన బాధ్యత జివిఎంసి యు.సి.డి. విభాగానిదే నని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శనివారం ఆమె యు.సి.డి. విభాగంపై ఫిర్యాదులు అధికంగా వస్తుండడంతో ప్రధాన కార్యాలయం లోని ప్రాజెక్టు డైరెక్టర్ (యు.సి.డి) విభాగాన్ని సందర్శించారు. సిబ్బంది హాజరు పట్టికను, వారి మూమెంట్ రిజిస్టర్లను, ప్రజలు పెట్టుకున్న అర్జీలను, స్పందన నుండి వచ్చిన ఫిర్యాదులను తనిఖీ చేసి, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను సీటు సీటుకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న నవరత్నాల పథకాలు అన్నీ ఈ విభాగం నుండే ప్రధానంగా ప్రజలకు చేరువ అవుతున్నందున ఈ విభాగంలోని ప్రతీ ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని, ప్రతీ పేదవానికి సంక్షేమ పథకాలు అందాలని, ప్రజలు పెట్టుకున్న అర్జీలను కాలయాపన చేయ కుండా త్వరితగతిన పూర్తి చేయాలని, ఎటువంటి ఫిర్యాదులు అయినా సిబ్బందిపై వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చ రించారు. వై.ఎస్.ఆర్. భీమా, ఋణ మాఫీ, వై.ఎస్.ఆర్. చేయూత, జగనన్న తోడు, విద్యా దీవెన, అమ్మ- ఒడి, నిరుపేద లకు ఇండ్లు లాంటి పథకాలు అన్ని ఈ విభాగం అందిస్తున్నం దున అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు చేరువయ్యేలా చూడాలని ఆదేశించారు.

# సామాజిక నిర్దేశనం చేసేది సాహిత్యం

## - 'సత్తివాడ సత్యాలు' పుస్తకావిష్కరణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సామాజిక నిర్దేశనం చేసేది సాహిత్యమేనని బిజెపి ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ అన్నారు. శనివారం సాయంత్రం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ప్రముఖ కవి సత్తివాడ శ్రీకాంత్ రచించిన " సత్తివాడ సత్యాలు" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్తివాడ సత్యాలు పుస్తకం ద్వారా కవి సత్తివాడ శ్రీకాంత్ చాలా విషయాలను విశదీకరించారని కొనియాడారు. ఈ పుస్తకంలో ఎన్నో జీవిత సత్యాలను తన కలం ద్వారా పొందుపరిచి చాలా మందిని ఆలోచింప జేశారని పేర్కొన్నారు. ఈ పుస్తకం తప్పకుండా అందరూ చదవాలని కోరారు. మరో అతిథి సింహాచలం దేవస్థానం ప్రత్యేక అహ్వానితులు ,,వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ అధ్యక్షుడు, అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కవి శ్రీకాంత్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. కవిగా, రచయితగా, షార్ట్ ఫిలిం మేకర్ గా, గేయరచయితగా రానిస్తూ తన కలం ద్వారా పలు అద్భుతాలను సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మరో అతిథి ప్రముఖ రచయిత డాక్టర్ డివి సూర్యారావు మాట్లాడుతూ సత్తివాడ శ్రీకాంత్ కు తనకు ఎంతో అనుబంధం ఉందని చెప్పారు. తాను ఏ కార్యక్రమం నిర్వహించిన తనను తప్పకుండా ఆహ్వానిస్తారని తెలిపారు. తన కలం ఎన్నో అద్భుతాలను సృష్టించిందని అన్నారు. అంశం ఏదైనా సరే దాని పై అవలీలగా కవితలు రాయడంలో శ్రీకాంత్ దిట్టని కొనియాడారు. అతనికి మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. సత్తివాడ సత్యాలు పుస్తకం అందరిని ఆకట్టుకుంటుందని తెలిపారు. కవి సత్తివాడ శ్రీకాంత్ మాట్లాడుతూ తన ప్రతి రచన సమాజ హితం కోరే ఉంటుందని పేర్కొన్నారు. నాలుగు మంచి విషయాలను నలుగురికి తెలియ చేయడం కోసం ఎప్పుడు ఆరాటపడుతుంటానని అన్నారు. తన రచనలలో అవి ప్రస్ఫుటంగా కనిపిస్తాయని అన్నారు.సత్తివాడ సత్యాలు పుస్తకంలో కూడా చాలా మంచి విషయాలను ప్రస్తావించినట్లు చెప్పారు.ఈ పుస్తకం తప్పకుండా అందరిని ఆలోజింప జేస్తుందని చెప్పారు. తన ప్రస్థానంలో నా వెంట ఉన్న నా కుటుంబ సభ్యులు, మిత్రులు ,శ్రేయోభిలాషులకు ఈ సంద ర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జిల్లా కేంద్ర గ్రంథాలయం చైర్ పెర్సన్ కొండా రమాదేవి పాల్గొన్నారు.

# తీర ప్రాంతంలో ఉన్న వ్యర్థాలను తొలగించండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తీర ప్రాంతాలలో ఉన్న వ్యర్థాలను తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్. జి. లక్ష్మీశ ప్రజా ఆరోగ్య విభాగపు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ 19వ వార్డు పరిధిలోని వాసవాని పాలెం పరిసర ప్రాంతాలలో పర్యటించారు. సేంద్రీయ ఎరువు తయారు చేస్తున్న ఇంటిని సందర్శించి కంపోస్ట్ తయారు చేయు విధానాన్ని పరిశీలించి వారికి కొన్ని సూచనలు ఇచ్చారు. కాలువలలో వ్యర్థాలు, ప్లాస్టిక్ అధికంగా కనిపిస్తున్నాయని వాటిని తొలగించి శుభ్రం చేయాలన్నారు. వార్డుకు ఆనుకొని ఉన్న బీచ్ పరిసర ప్రాంతాలలో చెత్త ఎక్కువగా ఉన్నందున స్పెషల్ డ్రైవ్ పెట్టి పారిశుద్ధ కార్మికులచే శుభ్రం చేయించాలని ఆదేశించారు. వాల్తేర్ డిపో వద్ద ఉన్న చెత్త కుప్పలు- కుప్పలుగా ఉంచి వాటిని ఎత్తక పోవడంపై ఉప కార్యనిర్వహక ఇంజనీరు, శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే చెత్తను ఎత్తించి డంపింగ్ యార్డుకు తరలించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఎఎంఒహెచ్ రమణమూర్తి, మలేరియా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఉప కార్యనిర్వహక ఇంజనీర్లు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో అన్నసమారాధన



అనకాపల్లి (విజయభాను న్యూస్) : విజయభాను..పట్టణంలోని గవరపాలెం పీలా గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద శనివారం జరిగిన భారీ అన్నసమారాధనకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా కళ్యాణ విందు ఏర్పాటు చేశారు సుమారు పదివేల మంది పరిసరప్రాంతాలు ప్రజలు అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ రఘునాథ్, పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, బిఎస్ఎంకే జోగినాయుడు వైసీపీ నాయకులు డాక్టర్ విష్ణుమూర్తి వనసమారాధన ప్రారంభించారు.

ముందుగా ఆలయ నిర్వాహకులు వారికి ఘనంగా స్వాగతం పలికారు గౌరీ పరమేశ్వరుల ఆలయానికి తీసుకువెళ్లారు ప్రత్యేక పూజలు చేయించారు అనంతరం అన్నధానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు స్వయంగా అన్న ప్రసాదం వితరణ చేయటం విశేషం ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో అలంకరించిన తీరు అందరిని ఆకట్టుకుంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది శాశ్వత చైర్మన్ నూకరాజు ఆలయ అధ్యక్షులు భీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు కార్యదర్శి బుద్ధ శివ కోశాధికారి బుద్ధ బుద్ధ శ్రీనివాసరావుతో పాటు సంఘ సభ్యులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సందిగ్ధంలో పడ్డ మున్సిపల్ షాపుల వ్యాపారస్తులు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక మెయన్ రోడ్ లో ఉన్న మున్సిపల్ షాపులపై అధికారులు ఎటూ తేల్చకపోవడంతో వ్యాపారస్తులు సందిగ్ధంలో పడ్డారని జివిఎంసి భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజుతో కలసి కార్పొరేటర్ గంటా అప్పలకొండ మాట్లాడుతూ భీమిలీ మున్సిపాలిటీగా ఉండేటప్పుడు గత 30 ఏళ్ల క్రితం మెయిన్ రోడ్డులో వ్యాపారస్థుల సౌలభ్యం కోసం షాపులు నిర్మించారని, వ్యాపారస్తులకు ప్రతీనెల అద్దె పద్దతిలో లీజుకు ఇచ్చారని అన్నారు. దీనివలన మున్సిపాలిటీ కి కూడా ఆదాయం వచ్చేదని గంటా అప్పలకొండ అన్నారు. భవనాలు శిథిలావస్థకు చేరాయని అధికారులు చెప్పడంతో ఉన్నవాటిని మరమ్మతులు చేయడమా లేక మొత్తం పడగొట్టి కొత్త భవనాలు నిర్మించాలా అనే విషయంపై పై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలియజేశారని అన్నారు. అధికారుల మాటలకు గౌరవించి షాపులు ఖాళీ చేసిన వ్యాపారస్తుల జీవనం నేడు అగమ్య గోచరంగా తయారైందని కార్పొరేటర్ గంటా అప్పలకొండ వాపోయారు. కంగారు కంగారుగా వ్యారస్తులకు నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించి ఇప్పటికి నెలలు గడుస్తున్నా ఎందుకు అధికారులు మౌనం వహిస్తున్నారని గంటా అప్పలకొండ ప్రశ్నించారు. గత 30 ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటూ బ్రతుకుచున్న వ్యాపారస్తులు నేడు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని వారి గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ హడావుడిగా షాపులు ఖాళీ చేయించి నేటికి ఎటువంటి పురోగతి లేకపోవడం తగదని అన్నారు. మున్సిపల్ షాపులు నిర్వహించే వారందరూ స్థానికులని, ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఉన్న షాపులను మరమ్మతులు చేస్తారా, లేక మొత్తం పడగొట్టి కొత్తవి కడతారా అనేది క్లారిటీ ఉండాలని అన్నారు.

గత ప్రభుత్వం అధికారంలో ఉండగా మాజీ, మంత్రి గంటా శ్రీనివాసరావు చొరవతో 2 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఉన్నారని, కొత్త భవనాలు కట్టుటకు ప్రతిపాదనలు కూడా తయారయ్యాయని అన్నారు. అధికారులు దానికి సంబంధించిన ఫైళ్లను బయటకు తీసి ప్రస్తుతం షాపుల గురించి ఉన్న వ్యాపారస్తుల సందిగ్ధంకు తెరదించాలని గంటా నూకరాజు అధికారులను కోరారు.

# సామాజిక సేవ కే పెద్ద పీట

## - చొక్కాకుల ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం చేస్తాం
## - హెచ్.ఎస్.సీ.ఏ యూనివర్శిటీ చొక్కాకుల వెంకటరావు కు డాక్టరేట్ ప్రధానం







విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : రానున్న రోజుల్లో సామాజిక సేవ కే పెద్ద పీట వేస్తూ, అన్ని రంగాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ వ్యవస్థాపకులు చొక్కాకుల వెంకటరావు పేర్కొన్నారు. చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చొక్కాకుల వెంకటరావు గత 15 సంవత్సరములనుండి తన ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య , బాలికల సంరక్షణ, ప్లాంటేషన్ అఫ్ ప్లాంట్స్ , ధార్మిక పరిరక్షణ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదలకు అండగా ఉన్నారు . తన సేవలను గుర్తించి, హెచ్.ఎస్.సీ.ఏ యూనివర్శిటీ హైదరాబాద్, అఫిలియేటెడ్ విత్ డే స్ప్రింగు థియోలాజికల్ యూనివర్శిటీ (యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికా) వారు శనివారం విశాఖపట్నం లో సెయింట్ ఫాల్ చర్చ్ నందు హెచ్.ఎస్.సీ.ఏ యూనివర్శిటీ డైరెక్టర్ & ఫౌండర్ డాక్టరు అనంద్ కుమార్ చొక్కాకుల వెంకటరావు కు డాక్టరేట్ (ఇన్ సోషల్ సర్వీస్ ) సర్టిఫికెట్ తో పాటు పట్టా ప్రదానం చేసారు. అనంతరం చొక్కాకుల వెంకట్రావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ట్రస్ట్ సేవలు విస్తృతం చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వీకే పిసిపిఐఆర్ యూడీసీ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి కుటుంబ సభ్యులు, సబ్బవరం మండలం అంతకాపల్లి ఎంపిటిసి చొక్కాకుల గోవింద దంపతులు, కోటకల కుమార్, బగాది విజయకుమార్, గుల్లిపల్లి చంద్రమౌళి, కొరబిల్లి విజయకుమార్, ముక్క రమణ, కర్రి శంకరరావు, రొంగలి బుచ్చెమునాయుడు,మెడపురెడ్డి జగన్నాదం, దాసరి నాయుడు మరియు చొక్కాకుల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, చొక్కాకుల అభిమానులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు .




గౌరవ డాక్టరేట్ బిరుదును అందుకున్న సందర్భంగా డాక్టర్ చొక్కాకుల వెంకటరావు దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్న విశాఖపట్నం పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు కరణం కృష్ణ...

# అప్పన్న ప్రహ్లోద మండపం అప్పగించండి

## - ఆర్థికంగా దేవస్థానానికి ఎనలేని నష్టం
## - కలెక్టర్‌కు సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు వినతి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానానికి చెందిన ప్రహ్లాద కళ్యాణమండపాన్ని తక్షణమే అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జునను శనివారం సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు కోరారు. ఈ మేరకు కలెక్టర్‌ను తన కార్యాలయంలో ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీనుబాబు, దశమంతుల మాణిక్యాలరావు, యండమూరి వెంకటరావు, ఎస్.రత్నం తదితరులు కలుసుకుని సింహాద్రినాధుడి చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నగరంలోని జగదాంబ జంక్షన్‌లో దేవస్థానానికి ఉన్న ప్రహ్లాద కళ్యాణమండపం అనేక ఏళ్లుగా సి ఆర్‌ఫిఎఫ్ ఆధీనంలో ఉండిపోయిందని, ప్రస్తుతం వారు కళ్యాణ మండపాన్ని హెడ్‌క్వార్టర్స్‌గా మార్చుకుని వినియోగిస్తున్నట్లు కలెక్టర్‌కు వీరు వివరించారు. దీనివల్ల దేవస్థానానికి ఆర్థికంగా ఎనలేని నష్టం కలుగుతుందని, ఏళ్ల తరబడి ఖాళీ చేయకపోవడం, కనీస నిర్వహాణ లేకపోవడం వల్ల ప్రహ్లాదమండపం క్రమేపి శిథిలావస్థకు చేరుకుంటుందని గంట్ల శ్రీనుబాబు కలెక్టర్‌కు వివరించారు. గత కొన్నేళ్లుగా దేవస్థానం అధికారులు కోరుతున్నా ఈ మండపాన్ని అప్పగించడం లేదని కలెక్టర్‌కు తెలియజేశారు. దీంతో కలెక్టర్ మల్లిఖార్జున సానుకూలంగా స్పందించారు. తక్షణమే ఈ విషయంపై వివరాలు తెలుసుకొని దేవస్దానానికి తగు న్యాయం చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి మరోసారి దేవస్థానం తరుపున వినతిపత్రం పంపాలని కలెక్టర్ ప్రత్యేక ఆహ్వానితులకు సూచించారు.ఇది ఇలా ఉండగా దేవస్థానానికి చెందిన సుమారు 485 ఎకరాలు భూములను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ అవసరాల నిమిత్తం తీసుకున్నా ప్రత్యామ్నాయం మాత్రం నేటికి ఆయా సంస్థలు చూపించలేదని శ్రీనుబాబు పేర్కొన్నారు. ఈ విషయాన్ని రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని శ్రీనుబాబు తెలిపారు. తద్వారా దేవస్థానానికి ఆదాయం సమకూర్చడమే తమ లక్ష్యమన్నారు.



# విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించిన వరుదు కళ్యాణి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన వరుదు కళ్యాణి శనివారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. పూజ్యస్వామివారితో కొంతసేపు ఏకాంతంగా మాట్లాడారు.

# పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ దంపతులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఎమ్మెల్సీ గా ఎన్నికైన సందర్భంగా శనివారం వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు గారు పలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సింహాచలం శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ప్రేత్యేక పూజ నిర్వహించి, తీర్ధ ప్రసాధములు అందజేశారు. అనంతరం కప్ప స్థంభం వద్ద ఆలింగనం చేసుకున్నారు. కార్య క్రమంలో ఆలయ అధికారులు, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.పెందుర్తి వెంకటాద్రి వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామివారి ని దర్శించు కొని, తీర్ధ ప్రసాధములు స్వీకరించారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి కి ప్రత్యేక పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు ,వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌరీ పరమేశ్వరుల ఉంజల్ సేవ



అనకాపల్లి ( విజయభాను న్యూస్) : గౌరీ పంచాయతన దేవస్థానంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉంజల్ సేవ ఘనంగా జరిగింది. శుక్రవారం రాత్రి162ఉంజల్ సేవకార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి, వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న. మళ్ల చంద్రశేఖర్ బ్రదర్స్, కుటుంబ సభ్యులు ఆద్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమము ముఖ్య అతిథులు శ్రీ గౌరీ పరమేశ్వరి అమృతవర్షిని శ్రీమతి పెతకం శెట్టి సుజాత గారిచే అన్నమయ్య కీర్తనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి శ్రీ అయ్యప్ప భక్త బృందం పాల్గొనడం జరిగింది ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు కార్యదర్శి బుద్ధ రవణాజీ కోశాధికారి కర్రిశివ సూర్యనారాయణ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా శ్రీ సత్యదేవుని జన్మ నక్షత్ర పూజలు



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో రత్నగిరి వాసుడైన శ్రీ సత్య దేవుడి జన్మ నక్షత్రం మఖ సందర్భంగా శనివారం శ్రీ స్వామి,అమ్మవార్లకు జన్మ నక్షత్ర పూజలు నిర్వహించారు.ముందుగావేకువజామున రెండు గంటలకు స్వామి వారిని అర్చక స్వాములు సుప్రభాతసేవతో మేలుకొలిపి అభ్యంగ స్నానమాచరింపశారు. అనంతరం పంచామృతాలతో అభిషేకించి స్వామి వారికి నూతన పట్టు వస్త్రాలను ధరింపజేశారు .అనంతరం ప్రధాన ఆలయంలో మూల వరకు మహన్యాస పూర్వక అభిషేకాలు చేపట్టారు.ఈ సందర్భంగా స్వామి,అమ్మవార్లను ప్రధాన ఆలయాన్ని వివిధ సుగంధభరిత పుష్పాలతో అలంకరించారు. అనంతరం 9 గంటలకు యాగశాలలో ఆలయ ప్రధాన అర్చకులు కోట.శ్రీను ఆధ్వర్యంలో వేద పండితులు,వ్రత పురోహితులు ఆయుష్య హోమం మొదలు పెట్టి 11 గంటలకు పూర్ణహుతి గావించారు.ఈ కార్యక్రమంలో వి.త్రినిధరావు, ఏఈవో ప్రసాద్ పాల్గొన్నారు.
















VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com